
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 300 | హైదరాబాద్ | మంగళవారం | 16 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## స్థానిక ఎన్నికల్లో


- అధికారులకు
సీఎం రేవంత్ కీలక ఆదేశాలు...

# బీసీ రిజర్వేషన్ల పెంపు..

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పెంచడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఇతర అంశాలపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలో కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నందున ఆ నివేదిక ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లడానికి ఎంత సమయం పడుతుందన్న వివరాలను అధికారులను అడిగారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా సాధ్యమైనంత తొందరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. మిగతా 2లో.

## సుప్రీంలో కేసీఆర్ పిటిషన్..

# విచారణ వాయిదా...



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** విద్యుత్ కమిషన్ రద్దు కోరుతూ గతంలో హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్.. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. కాగా, కేసీఆర్ వేసిన పిటిషన్ పై సుప్రీం కోర్టు నేడు విచారణ చేపట్టింది. అయితే, విచారణకు సమయం లేకపోవడంతో తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ విద్యుత్తు సంస్థలు చేసిన వెయ్యి మెగావాట్ల విద్యుత్తు కొనుగోళ్లు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపడంతో పాటు.. ఆ నిర్ణయాల్లోని నిబద్ధతను తేల్చడానికి రాష్ట్రప్రభుత్వం మార్చి 14న జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేసింది. అయితే కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952, విద్యుత్తు చట్టం–2003కి అది విరుద్ధమని.. దాన్ని రద్దుచేయాలని కేసీఆర్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్తు కొనుగోళ్లపై వివాదం ఉంటే.. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండళ్లు తేల్చాలే తప్ప.. దానిపై విచారించే అధికారం కమిషన్‌కు లేదని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు



**తెలంగాణవీణ,అమరావతి బ్యూరో,జూలై15:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం గన్నవరం విమానాశ్రయానికి హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లనున్నారు. మంగళవారం రాత్రి అక్కడే ఆయన బస చేయనున్నారు. బుధవారం కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షాతో పాటు పలువురిని కలిసి విభజన అంశాలపై చర్చిస్తారని సమాచారం. ఈ నెల 22 నుంచి పార్లమెంటు సమావేశాలు జరగనున్న విషయం తెలిసిందే. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇతర అంశాలపై వివిధ కేంద్ర మంత్రులను కలుస్తారని తెలుస్తోంది.






## ఆగస్టు నాటికి రైతులకు

# రుణమాఫీ

- వరంగల్లోని కలెక్టర్ కార్యాలయంలో రైతు భరోసాపై వర్క్‌షాపు ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు.

**తెలంగాణవీణ,హనుమకొండ,జూలై15:** రైతు భరోసా పథకం అమలుపై తెలంగాణ ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. రైతు భరోసా 5 ఎకరాలకు ఇవ్వాలా, 10 ఎకరాల వరకు ఇవ్వాలనే అంశంపై క్షేత్ర స్థాయిలో రైతులు, రైతు సంఘాల అభిప్రాయాలను ప్రభుత్వం తెలుసుకుంటుంది. ఉమ్మడి జిల్లాల వారీగా రైతు భరోసాపై ప్రభుత్వం వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రైతులతో సమావేశమై వారిచ్చే సలహాలు, సూచనలను కూడా మిగతా 2లో.

## ఐదు రోజులపాటు తెలంగాణలో భారీ వర్షాలు: వాతావరణశాఖ




2లో

## కావాలనే కాంగ్రెస్ పార్టీ విపక్ష ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిస్తోంది : కేటీఆర్

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులను కాలరాసే విధంగా కొత్త సంస్కృతిని తీసుకొచ్చిందని, కావాలనే విపక్ష ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆక్షేపిం చారు. ప్రోటోకాల్ ఉల్లంఘటనలకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రతి సందర్భ ంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకొన్న ఎమ్మెల్యేలకు స్థానిక నియోజకవర్గంలో జరిగే ఏ పనికి సంబంధించైనా ప్రోటోకాల్ ఉంటుంది. కాంగ్రెస్ నాయ కులు కావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అవమానించేలా ప్రోటోకాల్ ఉల్లం ఘనలకు పాల్పడుతు న్నారు అని ,ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు అందించాల్సిన చెక్కులను స్థానిక ఎమ్మెల్యేలను కాదని, కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తున్నారు అని పేర్కొన్నారు. హుజూ రాబాద్, అసిఫాబాద్ ,మహేశ్వరం సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న చాలా నియోజకవర్గాల్లో ఇలాగే జరుగుతోంది. శాసనసభ్యుల హక్కులు, వారికి ప్రోటోకాల్ పరిరక్షణ, గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత శాసనసభాపతిదే"అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.





# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలకు నిధులు విడుదల...



**తెలంగాణవీణ,హైదరాబాద్:** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాల చెల్లింపునకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేసింది. మల్టీపర్పస్ వర్కర్ల జీతాల కోసం రూ.150 కోట్లు విడుదల చేసింది. 29,676 మంది కార్మికులకు మే వరకు చెల్లించాల్సిన జీతాలకు నిధులు విడుదల చేసినట్లు పేర్కొంది. కాగా ఈరోజు పంచాయతీ రాజ్ శాఖపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో జరుగుతున్న పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన పటాన్‌చెరు ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి...



**తెలంగాణవీణ,హైదరాబాద్:** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గాలి అనిల్ కుమార్‌లు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో వారిద్దరికి ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నీలం మధు, శశికళా యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్‌లో పలువురు కార్పొరేటర్లు వారి అనుచరులు చేరారు. అయితే మహిపాల్‌రెడ్డి చేరికను కొన్ని రోజులుగా పటాన్ చెరు నేతలు కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధులు అడ్డుకుంటుండడంతో పిసిసి అగ్రనేతలు వారికి భరోసా ఇచ్చారు.మహిపాల్ రెడ్డి చేరికతో ఎలాంటి ఇబ్బందులు కలగవని సిఎం రేవంత్ వారికి భరోసా ఇవ్వడంతో మహిపాల్ రెడ్డి చేరికకు మార్గం సుగమమం అయ్యింది. సోమవారం సాయంత్రం పటాన్ చెరు నుంచి భారీ ర్యాలీగా సిఎం రేవంత్ రెడ్డి నివాసానికి గూడెం మహిపాల్ రెడ్డి బయలుదేరి వెళ్లారు. గూడెం మహిపాల్ రెడ్డి బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కారుదిగిన ఎమ్మెల్యేల సంఖ్య పదికి చేరింది. ఇప్పటి వరకు బిఆర్‌ఎస్ పార్టీ నుంచి దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

---

# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు అనుసరించిన రిజర్వేషన్ల విధానాలపై క్రమ పద్ధతిలో నివేదిక రూపొందించాలని అధికారులకు రేవంత్ ఆదేశించారు.ఈ విషయంలో పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్ తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సాధ్యమైనంత తొందరగా నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మారోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకుందామనిచెప్పారు.ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి జానా రెడ్డి, బీసీ కమిషన్ ఛైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్, రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో కొనసాగుతున్న పనుల ప్రగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలకు రూ.150 కోట్లు విడుదల

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెడింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల జీతాల చెల్లించేం దుకు రూ.150 కోట్లకు పైగా నిధులను విడుదల చేస్తూ పంచాయతీ రాజ్ కమీషనర్ అనితా రాంచంద్రన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని నెలలుగా పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని విమర్శలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం ఎట్టకేలకు నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో 29,676 మంది కార్మికులకు ఈ మొత్తాన్ని వేతనా లుగా చెల్లించాలని జిల్లాల వారీగా వివరాలను తెలియజేస్తూ ఉత్తర్వులు విడుదయ్యాయి. మే నెల వరకు ఉన్న వేతన బకాయిలు చెల్లించేందుకు ఈ మొత్తం విడుదల చేశామని, ఇందుకు అనుగుణంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసు కోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రుణమాఫీలో ఉన్నవి 2018నాటి విధానాలే: మంత్రి తుమ్మల

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** రుణమాఫీ కోసం ఎంపిక చేసిన మార్గదర్శకాలు 2018 లో అవలంబించిన విధానాలే 2024 లో కుడా ఎంపిక చేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అప్పుడు 2018 రుణ మాఫీ క్రింద 20 వేల కోట్లు ప్రకటించి , 2023 ఎన్నికల సంవత్సరలో 13 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి, అందులో 1400 కోట్లు వెనక్కి వచ్చిన కూడా కనీస స్పందన లేని ప్రబుద్ధులు ఈ రోజు మైకు ల ముందుకి వచ్చి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. రుణ మాఫీ పథకంలో రేషన్ కార్డ్ కేవలం కుటుంబాన్ని నిర్ణయించడానికి ప్రామాణికము మాత్రమె– అని తెలిపారు.తమ ప్రభుత్వం దగ్గర అందరి వివరాలు ఉన్నాయని, కుటుంబ నిర్ధారణ కాగానే రుణ మాఫీ మిగతా వారికి కూడా వర్తింపు అవుతుందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మోదటి 6 నెలల్లోనే, ఏక కాలంలో 2లక్షల రుణ మాఫీ చేస్తుంటే హర్షించాల్సిన గత ప్రభుత్వ వ్యవసాయ ఆర్థిక మంత్రులు, ఈ ప్రభుత్వం మీద బురద చల్లడానికి ప్రయత్నించడం చూస్తున్న తెలంగాణ సమాజం ముఖ్యంగా రైతాంగం వీరిని తప్పక అసహ్యించు కొంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# ఆగస్టు నాటికి రైతులకు రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి వర్గ ఉప సంఘం ఆచరణలోకి తీసుకుంటుంది. ఈ రోజు (సోమవారం) వరంగల్లోని కలెక్టర్ కార్యాలయంలో రైతు భరోసాపై వర్క్‌షాపు నిర్వహించారు.ఈ సమావే శంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. రైతు భరోసా పథకానికి సంబంధించి విధి, విధానాలపై మంత్రులు ఈ సమావేశంలో చర్చించారు. ఈ కమిటీ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పరిస్థితులు, సాగు విస్తీర్ణం, రైతాంగ స్థితిగతులపై అధ్యయనం చేస్తుంది. అయితే రైతులతో చర్చించిన తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు కీలక విషయాలు మీడియాకి వెల్లడించారు.రైతు భరోసా సదస్సులో పాల్గొన్న రైతుల అభిప్రాయం క్రోడీకరిస్తామని తెలిపారు. అందరి సూచనలు నోట్ చేసుకున్నా మన్నారు. అన్నింటినీ ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నా రు. అందరి అభిప్రాయానికి తగినట్టుగా సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. వరంగల్ నుంచే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు భరోసా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్ లాంటి పథకాలు అమలు చేశామని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు ఒక సారి ఇచ్చామని.. ఇప్పుడు రైతు భరోసాపై అమలుకు విధి విధానాల రూపకల్పన కోసం విస్తృత స్థాయిలో అభిప్రాయ సేకరణ చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీలో ఒక రోజంతా చర్చిస్తామని అన్నారు. రైతులకు అందించే భరోసా సొమ్ము ప్రజలు టాక్స్ రూప ంలో చెల్లించినవేనని అన్నారు. అందుకే ప్రతి పైసా సక్రమంగా వినియోగం కోసం అన్నివర్గాల నుంచి సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటున్నామని తెలిపా రు. రైతులకు బీమా సౌకర్యం కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ఇన్సురెన్స్ కంపెనీ లతోను చర్చలు జరుపుతున్నారని వివరించారు. తమ ప్రభుత్వంలో విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా చేశామని రైతులు స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకోవాలని సూచించారు. రైతుల అభిప్రాయాలు క్రోడీకరించి శాసన సభలో చర్చిస్తామని అన్నారు.చర్చించిన తర్వాతే రైతు భరోసా అమలు చేస్తామని అన్నారు. వచ్చే ప్రతీ చిన్న ఆదాయాన్ని పోగుచేసి ప్రజలకే పంచుతామని చెప్పారు. ప్రజల అభిప్రాయమే గవర్నమెంట్ జీవోగా వస్తుందని చెప్పారు. త్వరలోనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతున్నామని అన్నారు. రైతు భరోసాతో పాటు ఇన్‌ఫుట్ సబ్సిడీ లాంటి అంశాలను కూడా పరిగణ నలోకి తీసుకుంటామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# అలిగిన సబితమ్మ..



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** సాధారణంగా ప్రతి పక్షంలో ఉన్న ప్రజాప్రతినిధులు పట్ల అధికారులు ప్రోటోకాల్ సరిగా ఉండదు. ఈ మధ్య ఏ ప్రభుత్వం ఉన్నా ఇదే జరుగుతోంది. తాజాగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అలిగారు.బోనాల పండుగ చెక్కుల పంపిణీ సందర్భంగా రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం సిట్టింగ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రొటోకాల్‌ను పూర్తిగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ స్టేజ్ ముందు బైఠాయించారు.మహేశ్వరంలోని ఖిల్లా మైసమ్మ ఆలయంలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. చెక్కుల పంపిణీ సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యేగా సబితా ఇంద్ర రెడ్డి అక్కడి వచ్చారు. అయితే అధికారి మాత్రం కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డిని సమావేశానికి హాజరు కావాలని అభ్యర్థించారు. దీంతో సబిదా ఇంద్రా రెడ్డి ఆగ్రహ వ్యక్తం చేశారు. ఆమె ఎగ్జిక్యూటివ్ అధికారిని ప్రశ్నించారు.సబితా ఇంద్రారెడ్డి మద్దతుదారులను ఆలయంలోకి అనుమతించకపోవడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఇది గందరగోళానికి దారితీసింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులను వేదికపైకి అనుమతించడం ప్రొటోకాల్ ఉల్లంఘనేనని ఆమె నిరసన వ్యక్తం చేశారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను కూడా గౌరవించలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.సబితా ఇంద్రా రెడ్డి ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నేత క్రిశాక్ ఎక్స్ పోస్ట్ చేశారు. "ఆమె 5 సార్లు ఎమ్మెల్యే, ఎప్పుడూ ఓటమిని చూడలేదు. ఆమె తెలంగాణ రాష్ట్ర మంత్రిగా... వేదికపై కూర్చున్న కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యేలు కూడా కాదు...మహిళా ఎమ్మెల్యేకు అక్కడ స్థానం లేదు. ఆమె కూర్చుని ఉంది. ఆమె పేరు సబితా ఇంద్రారెడ్డి" అని ట్వీట్ చేశారు.

# నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఫొటో దిగాల్సిన అవసరం లేదు: పవన్ కల్యాణ్



**తెలంగాణవీణ,మంగళగిరి,జూలై15:** వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డుపైకి రావాలంటే భయమేసే పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ప్రతినిధుల భేటీలో ఆయన మాట్లాడారు."గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం. ఇంట్లో వాళ్లపై కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశాం. పార్లమెంటు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరు చూశాం. సుదీర్ఘ అనుభవం, సీఎంగా పనిచేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు.నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన అవసరం లేదు. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం చేశాం. జనసేన తీసుకున్న మంత్రి పదవులు కూడా ప్రజలతో నిత్యం సంబంధం ఉన్నవి. మన పార్టీ ఎంపీలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడాలి. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఎంత సాధించినా తగ్గి ఉండటం అవసరం. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఇలాంటి మెజార్టీ రాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతో అన్నారు. వైకాపా వాళ్లు మనకు ప్రత్యర్థులు మాత్రమే, శత్రువులు కాదు. చేతగాక కాదు.. కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిది కాదు. వైకాపా చేసిన తప్పులు మనం చేయకూడదు. అలాగని వాళ్లు చేసిన తప్పులు సహించేదిలేదు.. చట్టపరంగా చర్యలు ఉంటాయి.సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నేను ప్రధాని మోదీని ఇప్పటివరకూ ఏం అడగలేదు. ఇప్పుడు రాష్ట్రం కోసం అడుగుతా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా. రైల్వే జోన్ ఏర్పాటు గురించి, 25 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతా" అని పవన్ తెలిపారు.

# వైభవంగా జగన్నాథ రథయాత్ర...



**తెలంగాణవీణ,కరీంనగర్ కల్చరల్, జూలై 15:** ఇస్కాన్ మందిరం కరీంనగర్, జగన్నాథ రథయాత్ర కమిటీ, ప్రజ్ఞాభారతి సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జగన్నాథ రథయాత్రను సోమవారం వైభవంగా నిర్వహించారు.వర్షం కురిసినా తడుస్తూ వందలాది మంది రథాన్ని లాగుతూ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. రాంనగర్ రమాసత్యనారాయణస్వామి ఆలయం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు పూజలు చేశారు. పూరీ యాత్ర మాదిరి రథం ముందు శుభ్రం చేశారు. గీతా భక్త సమాజం అధ్యక్షుడు బండ సత్తయ్య ఆధ్వర్యంలో వుప్పల రామేశం, చిట్టుమల్ల దామోదర్, చిన్న వేంకటయ్య, సభ్యులు సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. మయూరగిరి పీఠాధిపతి నమిలకొండ రమణాచార్యస్వామి పాల్గొన్నారు. మంకమ్మతోట, రాంనగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం బాధ్యులు పండ్లు, మంచినీరు వితరణ చేశారు. దారి పొడవునా వేషధారణలు, భజనలు, కోలాటాలు, నృత్యాలు, ఒగ్గుడోలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవో కుందారపు మహేశ్వర్, యాత్ర చైర్మన్ కన్న కృష్ణ, కో చైర్మన్లు తుమ్మల రమేశ్‌రెడ్డి, కోమాళ్ల రాజేందర్‌రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ప్రజ్ఞాభారతి ప్రతినిధి డాక్టర్ ఎల్ రాజభాస్కరరెడ్డి, మందల నగేశ్‌రెడ్డి, నంది శ్రీనివాస్, గసికంటి జనార్దన్‌రెడ్డి, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, గర్రెపల్లి మహేశ్వరశర్మ పాల్గొన్నారు.


# ఐదు రోజులపాటు తెలంగాణలో భారీ వర్షాలు: వాతావరణశాఖ



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** రాగల ఐదు రోజులపాటు ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆగ్నేయ, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనంతోపాటు షియర్ జోన్ ఏర్పడిందని ఈ ప్రభావంతోనే వర్షాలు కురుస్తాయని తెలిపింది.ఇవాళ (సోమవారం) కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఈ నెల 18, 19 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది.


# సముద్ర గర్భంలో రామసేతు వంతెన నిజమే: ఇస్రో

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై15:** భారత్, శ్రీలంకల మధ్య రామసేతు వంతెన కాల్పనికం కాదని, నిజమేనని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది. ఇస్రో శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన ఐస్‌శాట్ 2 డేటాను వినియోగించి తమిళనాడు లోని ఈ వంతెనకు సంబంధించిన మ్యాప్‌ను విడుదల చేశారు. భారత్, శ్రీలంక మధ్య ఉండే ఈ వంతెన పొడవు 29 కిమీ ఉం డగా, ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్టు నిర్ధారించారు. ఈ వంతెన తమిళనాడులోని రామేశ్వరం ద్వీపం ఆగ్నేయ దిక్కులోని ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తలైమన్నార్ వాయువ్య దిశ వరకు విస్తరించి ఉంది. దీనిని సున్నపురాతితో నిర్మించినట్టు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగి ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.



# రోడ్డు మరమతులు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి...




Prajavani Acknowledgement Receipt
Village:RAMPALLE
Mandal:KEESARA
Grievance Subject:Requests
Your Grievance is Registered vide Registration no.MCNAG/E/2024/00012 On15-07-2024Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to MC Nagaram

**తెలంగాణవీణ, కీసర:** నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి నుంచి చర్లపల్లి వైపు వెళ్లే రహాదారి గుంతల మయంగా మారినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదని, ఇక్కడి రహాదారి మరమతులకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రాంపల్లి ప్రాంతానికి చెందిన గండి అంజయ్యగౌడ్, బందేల శ్రీనివాస్ లు జిల్లా కలెక్టరుకు వినతి పత్రాన్ని అందజేశారు. నిత్యం ఇక్కడి రహాదారిపై వేలాధి వాహానాలు రాకపోకలు సాగిస్తూ పలు ప్రమాధాల బారిన పడుతున్నారన్నారు. పరిసరాల్లో అనుమతులు లేని రెడిమిక్స్ లు, బారీ షెడ్లు వెలుస్తున్నాయని దీంతో రహాదారులు గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఇక్కడి రహాదారులను పరిశీలించి అనుమతులు లేకుండా వెలుస్తున్న బారీ షెడ్లపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఓయూ విద్యార్థి టీడీఎస్ఎఫ్ నాయకుడు విజయ్ నాయక్ ముందస్తు అరెస్టు చేసిన ఓయూ పోలీసులు




**తెలంగాణ వీణ/ఓయూ:** డీఎస్సీ తో పాటు గ్రూప్ -2,గ్రూప్ -3,పోస్టులు పెంచి ,డిసెంబర్ లో వాయిదా వేయాలని సచివాలయము ముట్టడిలో భాగంగా తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరమ్( టీడీఎస్ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ను ఉదయన్నే ఓయూ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పోటీ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే ఇంకా ఉద్యమం ఉధృతం అవుతుందన్నారు.

# ఉన్నత విద్యా మండలి సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి నేతలు




**తెలంగాణ వీణ,ఓయూ:** ఉన్నత విద్య మండలి సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ ప్రెసిడెంట్, ఓయూ కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ, డిబిసిఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్, మరియు ఓయూ విద్యార్థి నాయకుడు పార్థు తదితరులు ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ముజఫర్ అహ్మద్ నగర్‌లో నివాసాలకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి

**- ఎంసిపిఐ(యు) నాయకుల వినతి**






**తెలంగాణవీణ,శేర్లింగంపల్లి,జూలై15:** రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్లో 35 సంవత్సరాలుగ నివాసం ఉంటున్న ఇళ్లకు ఇచ్చిన నోటీసులను ఉపసవారించుకోవాలని ఎంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శివర్గ సభ్యులు శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి,కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి,జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యు)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ..మియాపూర్ 100 సర్వే నంబర్ లోని ముజాఫర్ అహ్మద్ నగర్ లో 35 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాలు చట్టబద్ధత చేయాలనే విజ్ఞప్తుల మేరకు ఆనాటి పూరపాలక సంఘం నేటి జిహెచ్ఎంసి,జలమండలి, రెవెన్యూ అధికారులు అలాగే ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఇంటి నంబర్లు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మంచినీటి సౌకర్యం వీధి దీపాలు లాంటి అనేక మౌలిక వసతులు కల్పించినారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో అర కొర జీవితాలను కొనసాగిస్తూ సంవత్సరాల తరబడి నిలువ నీడ ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గ ప్రజలకు రెవిన్యూ హెచ్ఎండిఏ అధికారులు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. మియాపూర్ పరిధిలోని అనేక సర్వే నెంబర్ల లో ప్రభుత్వ భూములను భూ బకాసురులు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలు చేసి బౌల అంతరస్తులు కడుతున్నారని ఎంసీపీఐ (యు) అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన పట్టింపు లేని అధికారులు ముజఫర్ అహమ్మద్ నగర్ లో సంవత్సరాల తరబడి నివాసాలు ఉంటున్న వారికి నోటీసులు ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకొని వారి నివాసాలకు చట్టబద్ధత కల్పించాలని వారు వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ (యు )గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య తాండ్ర కళావతి,పల్లె మురళి,అంగడి పుష్ప, వి తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి**



**తెలంగాణవీణ,తొర్రూర్ రూరల్,జూలై15:** తొర్రూర్ మండలం కేంద్రంలోని లయన్స్ భవనంలో సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సై రెడ్డి నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశనికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు విచ్చేసి వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థలలో ఎలక్షన్లో ప్రత్యానయం కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని అలాగే రాష్ట్రంలోని రాజకీయాలు సమర్థవంతంగా లేవని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపైన ప్రజలు అర్థం చేసుకొని మొన్న జరిగినటువంటి ఉప ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటకట్టకుండానే 14స్థానాల్లో పోటీ చేసి కేవలం రెండు స్థానాలకే పరిమితమైందని పార్లమెంట్ ఎన్నికల ముందు 400 సీట్లు వస్తాయని తద్వారా రాజ్యాంగాన్ని మారుస్తామని అనుకున్నారు కానీ ప్రజలు చైతన్యవంతులై బిజెపి విధానాలపై స్వల్ప తేడాతో మూడోసారి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడం జరిగింది రెండోసారి వచ్చి రైలు, ఎల్ఐసి, స్టీల్ ఫ్యాక్టరీ,ప్రభుత్వ భూములను అంబానీ ఆదాలకు కట్ట పెట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,సహాయ కార్యదర్శి పేర బోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్, డిహెచ్పిఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, కోటగిరి యకాంతం, మందపురి శ్యాంసుందర్,బూర్గు యాదగిరి,వెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బి,సి,ఎ కేటగిరీలోకి మార్చాలి

**- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



**తెలంగాణవీణ,కేసముద్రం,జూలై15:** ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ఆదేశానుసారం రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమం,అభివృద్ధి కొరకు బిసి-డి కేటగిరి నుండి ముదిరాజ్ కులస్తులను బీసీ-ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో మండలం లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజులు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, మండల అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొడుగు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, మండల అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తంలో పేర్కొన్న హామీ మేరకు ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని, బీసీ బందు మాదిరిగా ముదిరాజులకు మత్స్య బంధు అమలు చేయాలని, మత్స్య శాఖ కార్పొరేషన్ కు ముదిరాజులనే చైర్మన్ గా ఎంపిక చేయాలని, రాష్ట్రంలో 14 శాతం ఉన్న ముదిరాజులకు రాజకీయంగా రిజర్వేషన్ అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన ఏకైక ఎమ్మెల్యే కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మత్స్య కార్పొరేషన్ కు రూ. 3 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్ కులస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ సోదరులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి హాజరైన ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, మహబూబాద్ జిల్లా కార్యదర్శి సూరయ్య, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పిడుగు వెంకన్న, ఇనుగుర్తి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మల్లం యాకయ్య, గుండా వెంకన్న, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు వీరభద్రం, వీరయ్య, శ్రీనివాస్, మధుకర్, విజయేందర్, కుమార్, సంపత్, విజేందర్, అశోక్, మల్లేశం, మాలి సుధాకర్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ సారయ్య అర్పణపల్లి గుండె బోయిన వీరయ్య , కోమటిపల్లి మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, వివిధ గ్రామాల ముదిరాజులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్తాయిద్ పురా పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక సంబరాలు..







**తెలంగాణవీణ, హైదరాబాద్ :** మధుర స్మృతులు అలనాటి.. జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు... ఆ పూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. ఆదివారం ఎస్.ఆర్ ,కన్వెన్షన్ హాల్ లో, 2%ం% బస్ స్టాప్ కార్వాన్ ముస్తాయిద్ పురా 1995- 96 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరినొకరు పలకిరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కొంత మంది విద్యార్థులు ఒకరికొకరు గుర్తు వచ్చిన తర్వాత ఆలింగనం చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరిచారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలవడంతో వారిలో చెప్పలేని ఆనందం, సంతోషం, కొందరి కళ్ళనుంచి ఆనంద బాష్పాలు రాలాయి. గతంలో తాము పాఠాలు నేర్పిన విద్యార్థులు, ఇన్ని ఏళ్ళకు కూడా తమను ఏమాత్రం మర్చిపోకుండ తమను గుర్తించుకుని, ప్రత్యేకంగా విద్యార్థులందరు కలిసి సరిగ్గా 28 ఏళ్ళ తర్వాత తమకు పాఠాలను నేర్పిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్రావు సార్, ఉపాధ్యాయులు నారాయణ సార్, దత్తాత్రేయ సార్, జ్యోతి టీచర్ , శ్రీనివాస్ రెడ్డి సార్, ఉమారాణి టీచర్ వంటి గురువులందరిని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి, ఆత్మీయంగా శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించి, మెమోంటోలను అందజేసి గురువుల రుణాన్ని ఈ విధంగా ముస్తాయిద్ పుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995-96 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులందరు ఒకే వేదికమీదకు రావడం, అందరూ కలిసి గురువులను ఘనంగా సత్కరించడంవంటి ఘటన అటు గురువుల్లో, ఇటు శిష్యుల్లో జీవితాంతం గుర్తుండిపోతుంది. ఇదే అసలు పినలైన "గురు-శిష్యులు" ఆత్మీయ అనుబంధం", అవును తాము ప్రభుత్వ పాఠశాలలో చదివినాము.... ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ఏదిగినాం.... అందుకు తమకు ఆనాటి గురువులు ఎంతో క్రమశిక్షణతో అనాడు విద్యను నేర్పించడంతో, నేడు తాము సైతం ఎన్నో రంగాల్లో తమ ప్రతిభను చాటిచెబుతున్నామని, ఇది ముమ్మా టికి గురుపులు ప్రధాన ఆశీస్సులే తమను ఈ స్థాయికి తీసుకువచ్చిందని, పోలీస్ నిఘా దిన పత్రిక ఎడిటర్ కేమోజు శ్రీనివాస్ ప్రత్యేకంగా మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక మంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు గుంటోజు నగేష్, సుదర్శన్.ఏ. శ్రీనివాస్, నరసింహ,నరసింహస్వామి,వేణుగోపాల్, శ్రీధర్, కేమోజు శ్రీనివాస్, రవీందర్, దత్త రాజు ,గోపాల కృష్ణ మూర్తి, శేఖర్, వెంకటేష్, మైకం శ్రీనివాస్, కరణ్, చంద్రశేఖర్, రామకృష్ణ, విద్యావతి, ఉమా, నిర్మల,శ్రీవాణి, ఉమాబాయ్ , నివేదిత,సుచిత్ర, భాగ్యలక్ష్మి, సావిత్రి,పద్మావతి తదితరులు కుటుంబ సభ్యులతో కల్సి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

- మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్



**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** ప్రజల నుండి వచ్చిన ప్రజావాణిలో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు మల్కాజి గిరి కార్పొరేషన్ శ్రావణ్ తెలిపారు. సోమవారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు. సమస్యలను అధికారులకు తెలిపారు.పలు టాక్స్ సమస్యలను, మల్కాజ్గిరి లో గ్రంధాలయం ఏర్పాటు సమస్యలు, నాలా పనులలో సేఫ్టీ, హోర్డిక్చులరే కొమ్మలు ఎత్తడం, స్ట్రీట్ లైట్స్ తదితర సమస్య లను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు.రేషన్ కార్డు ఉన్నా ఉచిత విద్యుత్, పెన్షన్ సమస్యలని పరిస్కరించాలని అధికారులకు తెలిపారు. అనంతరం వాటర్ వర్క్స్ అధికారులతో తన కార్యాల యంలో సమావేశమై నూతన డ్రైనేజ్ పనుల పైన సమీక్ష నిర్వ హించారు. మున్సిపల్, వాటర్ వర్క్స్ అధికా రులు బీజేపీ నాయకులు గౌలికర్ ఆనంద్, వెంకటేష్ పాల్గొన్నారు.

## సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**తెలంగాణవీణ,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర నూతన సీడ్ కార్పొరేటస్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. అవినాశ్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ నాయకులు కామిడి జీవన్ రెడ్డి, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డిలు సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సర్కరించి శుభాకంక్షలు తెలిపారు.

## నారాయణ మంత్రంతో మారుమరోగిపోయిన యాదాద్రి కొండ







**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం అయినందున భక్తులంతా తండోపతండాలుగా విచ్చేసి స్వామివారిని భజనలతో నామ సంకీర్తనలతో స్వామివారిని స్మరిస్తూ భజనలు చేస్తూ కాలినడకన గిరిప్రదక్షిణ చేశారు ఈ కార్యక్రమానికి సుమారు పదివేల మంది పైచిలుకి భక్తులు పాల్గొన్నారు గోవిందా గోవిందా అని నామస్మరణతో యాదాద్రి కొండ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులంతా గిరి ప్రదక్షణ గావించారు ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థానం వారు కూడా ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా మంచినీటి సదుపాయం కూడా కల్పించారు.

## యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంచనారసింహుని ఆలయంలో సోమవారం నాడు యాదాద్రి కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.శ్రీలక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగావైకుంఠ ద్వారం వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఆలయ సిబ్బంది అధికారులు,స్థానికులు వేలాది మంది భక్తులు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూతుర్లు అఖిల శృతి కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు.గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేసారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్రత మండపం వద్ద మొక్కలు నాటారు. మండలంలోని సైదాపూర్ గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు.

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ ప్రమాణస్వీకారోత్సవం...

**తెలంగాణవీణ, మేడిపల్లి:** బోడుప్పల్ మేయర్‌గా తోటకూర అజయ్ యాదవ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ మేయర్ గా కొత్త శ్రవంతి కిషోర్ ను కార్పొరేటర్లు ఎన్నికున్నారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ లో ఇరువురు ప్రమాణంస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. తనకు సహకరించిన బోడుప్పల్ కాంగ్రెస్ ఆధాక్షులు పోగుల నర్సింహా రెడ్డికీ, కార్పొరేటర్లకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అజయ్ యాదవ్ మేయర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు జిల్లా కాంగ్రెస్ నేతలు అజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కవాడి మధవరెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి , కవాడి వామన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మేయర్ అజయ్ ను కలిసి అభినందించారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**తెలంగాణ వీణ, కాప్రా:** కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1998-99 సిల్వార్ జూబ్లీ ఇయర్ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలిసి గతం జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ వేడుకలు జరుపుకు న్నారు. చిన్న నాటి స్నేహితులు అందరూ ఒక చోట కలుసుకు తీపు గుర్తులను గుర్తు చేసుకుని తమ కష్టసుఖాలను పంచుకున్నారు మాజీ హెడ్ మాస్టర్ శివశరణప్ప, రమేష్ రెడ్డి శారదా టీచర్, భారతి టీచర్, ప్రస్తుతఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థు లు సురేందర్, పాండు, నాగరాజు, అనిల్,చిత్తరి, బాబు, యాదగిరిలతో పాటు బ్యాచ్ విద్యార్థులు కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మెళనంలో పాల్గొన్నారు.





మంగళవారం 16 జూలై 2024
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# హైదరాబాద్

# ప్రభుత్వం నుండి బ్రాహ్మణపరిషత్‌కు రావలిసిన నిధులు, నియామకాలపై 18న చలో ధర్నా చౌక్

**- గోగులపాటి కృష్ణమోహన్ పిలుపు**

**తెలంగాణ వీణ,కుత్బుల్లాపూర్:** ప్రభుత్వం నుండి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు రావలిసిన నిధులు మరియు టిబిఎస్పి ఛైర్మన్ నియమకం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18 వ తేదీ గురువారం ఉదయం పది గంటలకు ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో జరిగే నిరసన కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని సంఘాల సభ్యులు ప్రతి బ్రాహ్మణుడు ఈ కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు.సూరారం కాలనిలో వాసుదేవ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2007 జనవరి నెలాఖరులో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రారంభించినప్పటి నుండి తెలంగాణలోని బ్రాహ్మణులకు ఎంతోమందికి మేలు చేకూరిందని ఆయన అన్నారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించి నిధులు మంజూరు చేసినారని, అన్ని కులాల వారి గురించి ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి గారు ఇప్పటివరకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు నిధులు కేటాయించకపోగా.. సంక్షేమ పరిషత్ కు చైర్మన్ ను కూడా నియమించక పోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు బెస్ట్ స్కీమ్ ద్వారా 1879 మంది



అర్హులైన అభ్యర్థులకు, 700 మంది ఇంటర్వ్యూ అయి లోన్ కోసం వేచి చూస్తున్న అభ్యర్థులకు కలిపి సుమారు 20 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, అలాగే ఎన్నో ఆశలతో అప్పులు చేసి వివేకానంద స్కీం ద్వారా విదేశి విద్య అభ్యసించడానికి విదేశాలకు వెళ్లిన 350 మంది విద్యార్థులకు గత పది నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, అలాగే విదేశాలకు వెళ్లి ఇంటర్వ్యూల కోసం దరఖాస్తు చేసుకున్న మరో 350 మంది విద్యార్థులకు ఇప్పటివరకు అతిగతి లేదని సుమారుగా 30 కోట్ల రూపాయల వరకు వీరికి ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని గోగులపాడు కృష్ణమోహన్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 50 కోట్ల రూపాయలు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు విడుదల చేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని మరియు వెంటనే తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు చైర్మన్ ను మరియు కార్యవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 18వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌకు వద్ద చేపట్టే నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్క బ్రాహ్మణ బంధువు పాల్గొని బ్రాహ్మణుల హక్కుల పరిరక్షణ కోసం నడుము బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం

**తెలంగాణ వీణ ,ఉప్పల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బోనాల పండుగను పురస్కరించుకొని ఈరోజు ఉప్పల్ నియోజకవర్గం లోని అమ్మవారి ఆలయాలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎగ్గ మల్లేష్ కురుమ, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్సీ యగ్గ మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని ,ఈసారి ఆలయాలకు ఇచ్చే చెక్కులు బోనాల పండుగకు ముందుగానే వచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కంటే పది పర్సెంట్ ఎక్కువ ఆలయాలకు డబ్బులు కేటాయించిందని అన్నారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు ప్రతి గుడి దగ్గర భక్తులకు ప్రత్యేక లైన్లు ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా బోనాలు ఎత్తుకొని వచ్చే మహిళలకు ప్రత్యేక లైను ఏర్పాటు చేసి తొందరగా అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని, టెంపుల్ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉండే విధంగా జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది సహకారం తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ సిబ్బందిని ప్రతి గుడి దగ్గర ఏర్పాటు చేసుకునే విధంగా కమిటీ సభ్యులు ముందుండాలని, ఈసారి బోనాల పండుగకు అంగరంగ వైభవంగా బ్యాండ్ బాజాలు, సౌండ్ సిస్టం తో పాటు అందరూ కలిసి మెలిసి బోనాల పండగ చేసుకోవాలని తెలుపుతూ అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ ,ఈవో భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ , జిహెచ్ఎంసి కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, శాంతి



సాయిజన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, బండారు శ్రీవాణి, కిక్కిరేణి చేతన , టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి ,చేర్యాల శ్రీనివాస్ ,మాస శేఖర్, నియోజకవర్గంలోని ఆలయాల కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోనాల పండుగ చెక్కుల పంపిణీ

**తెలంగాణ వీణ, కాప్రా:** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ఆషాడ మాస బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం కుషాయిగూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాలకు బోనాల పండుగ సంబంధించిన చెక్కులను ఎంఎల్సీ ఎగ్ మల్లేష్ , కార్పొరేటర్ బొంతు శ్రీదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ప్రతి సంవత్సరం పండుగ అయిపోయిన తర్వాత నెల రోజులకి గత ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము పండుగకు ముందే చెక్కులను ఇవ్వడంతో పాటు 10శాతం పెంచి ఇవ్వడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సదర్భంగా కార్పొరేటర్ బొంత శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం నిధులు పెంచడం వలన ఆయా గుడిలో ఏర్పాట్లని ఘనంగా చేసుకునే అవకాశం కలిగిందన్నారు. బోనం సమర్పించే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో భాగ్యలక్ష్మి , ఎమ్మార్వో సుచరిత , వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శ్రీవాణి ,చేతన వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో, కాంగ్రెస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# బోనాల చెక్కుల పంపిణీ

**- ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆలయాలకు బోనాల పండుగ సంబంధించిన చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్. ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ విజయ వినాయక ఆలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల అయిలయ్య, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఎండోమెంట్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రత్యేకగా బోనాల పండుగ నిలిచిందని, అమ్మవారి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి తెలంగాణ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని తెలిపారు. నియోజకవర్గంలో 153 దరఖాస్తులు వచ్చాయని,61,75,400 నగదును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు ,ప్రేమ్ కుమార్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, మీనా ఉపేందర్ రెడ్డి, రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్బి.ఆర్.ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేశ్, మేకల రాము యాదవ్,జీ.కే హనుమంత్ రావు,మధుసూధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ వంశీ ముదిరాజ్ ,ఉస్మాన్,ఇబ్రహీం లతో పాటు వివిధ పార్టీల నాయకులు ఆలయ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## పర్యవరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి: మేయర్ దొంతగాని శాంతి



**తెలంగాణవీణ, జవహర్ నగర్:** పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని మేయర్ దొంతగాని శాంతి పిలుపునిచ్చారు. సోమవారం బాలాజీ నగర్ జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి వన మహోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.



## డబుల్ బెడ్రూమ్ ఇండ్లను స్థానికులకు కేటాయించాలని వినతి...

**తెలంగాణవీణ, కీసర:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 258లో నిర్మించిన డబుల్ బెడ్ ఇళ్ల ను స్థానికులకు కేటాయించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో స్థానికులకు పదిశాతం కేటాయిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించినా, స్థానికులకు కేటాయించకుండా స్థానికేతరులకే కేటాయించారనీ గతంలోనే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఇక్కడి రెండు పడకల ఇండ్లను స్థానికులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మునుగంటి సురేష్, మాజీ ఎంపీటీసీ తరిగుప్పల బాలరాజు, నాగారం కౌన్సిలర్ బీజ్జా శ్రీనివాస్‌గౌడ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు బుద్దవరం వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, జంగారెడ్డి, నాయకులు అక్కాల సురేష్, పొట్టంశెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు, జూపల్లి నరేష్‌లు పాల్గొన్నారు.

## మీర్పేట హెచ్ బీ కాలనీలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే



**తెలంగాణవీణ, కాప్రా:** కాప్రా సర్కిల్ మీర్పేట హెచ్బీకాలనీలోని తిరుమలనగర్ లో ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఎడ్యూకేషనల్ అకాడమిని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.నాయకులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, శ్రీనివాస రావు, మురళీకృష్ణ, రంగసాయి, చారి, కరుణాకర్, గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలరాజు, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరిలు పాల్గొన్నారు.

## కుషాయిగూడ నుంచి అరుణాచాలనికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు...

**తెలంగాణవీణ, కాప్రా:** కుషాయిగూడ నుంచి అరుణాచాలనికి ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ పి.చంద్రకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కుషాయిగూడ పరిసర ప్రాంతాలలతో పాటు నాగరం నుండి అరుణాచలం వరకు ప్రత్యేక సర్విస్ ను ఈ నెల19 శుక్రవారం సాయంత్రం 7.00 గంటలకు బయలు దేరే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సర్విస్ నం 98884 గల బస్సు నాగరం, ఇ.సి.ఐ. యల్ , నేరేడ్మెట్, మల్కాజిగిరి , తార్నాక, ఎంజీబీఎస్ మీదుగా బయలు దేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం చేరుకుని తిరగి 21న సాయంత్రం అరుణాచలం నుంచి బయలుదేరి 22 సోమవారం ఈసిఐఎల్ కు చేరుకుంటుందన్నారు. ఈ ప్రత్యేక బస్సు లో టికెట్ చార్జీ ఒక్కొక్కరికి( పిల్లలు/ పెద్దలు) 3790 రూ: లుగా నిర్ణయించినట్లు దర్శనం, భోజనం వసతిల ఖర్చు ప్రయాణికులదేనని తెలిపారు. టికెట్స్ బుకింగ్ కొరకు ఆన్లైన్ లో www.tgsrtconline.inలో, ఈసీఐఎల్ బస్టాండ్ వద్దగానీ, నేరేడ్మెట్, నాగారం, మల్కాజిగిరిలోని ఏ .టి .బి ఏజెంట్ కౌంటర్లలో టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# జనరల్

మంగళవారం 16 జులై 2024

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంపై అవగాహన సదస్సు..





**తెలంగాణ వీణ, యాదగిరి గుట్ట:** ఆర్యాజనని రామకృష్ణ మఠం వారి ఆధ్వర్యం లో నాడు యాదగిరి గుట్ట పట్టన్నం లోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలు లో గర్భిణీ స్త్రీలకు శిక్షణ సదస్సు నిర్వహించారు.గర్భం తో ఉన్నపుడే శిశువుకు మంచి పరివర్తన ఇవ్వాలని,పౌష్టిక ఆహారం తీసుకోవాలని చెప్పట్టం జరిగింది. అలాగే యోగా, ధ్యానం కూడా చేయించారు. ఈ సదస్సులో 130 మంది గర్భిణీ స్త్రీలు 100 మంది అంగన్వాడి టీచర్లు ,ఆశా వర్కర్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాదగిరి గుట్ట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రచ్చ శ్రీనివాస్, విశిష్ట అతిథులుగా సీ డీ పీ ఓ చంద్రకల సూపర్వైజర్ జంగమ్మ. కార్యక్రమంలో శిక్షణ నిపుణులు నిహారిక యోగా నిపుణులు మాధవీ కోఆర్డినేటర్ దశరథ్ జీవన్ పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని తెలియ పరిచారు.ఈ సదస్సుకు సిరిమల్లె గౌరమ్మ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎమెరల్డ్ కె బి ఈవెంట్స్ భాస్కర్ , సంఘా మిత్ర సేవా సమితి. సంస్థలు సహకరించారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన కొలిచెలిమే స్వామి



**తెలంగాణ వీణ, సిద్దిపేట్ జిల్లా:**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొలిచేలిమే స్వామి. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజలకు ఎల్లవేళల సేవలందించే పార్టీ అని, కార్యకర్తలే పార్టీకి పట్టుగోమ్మలని దేశంలో ఎక్కడా లేని విధంగా మన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలను అమలు చేసి ప్రతి కార్యకర్తకు పథకాలను అందించిందని అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులకు అండగా బిఆర్ ఎస్ పార్టీ ఉంటుందని రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యానికి ప్రతీకగా మొహారం పండుగ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్ట పట్టణంలోని 12వ వార్డులో మొహరం వేడుకల్లో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. పవిత్ర యుద్ధంలో అమరులైన మహమ్మద్ అసైన్, హుస్సేన్ అన్నదమ్ముల అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ పండుగలో హిందూ ముస్లిం కలిసి ఘనంగా నిర్వహించుకుంటూ శాంతికి, మతసామరస్యానికి ప్రతీకగా ఈ వేడుక జరుపుకుంటారని అన్నారు.



# భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు సన్మానం

**- మా యువతకు మార్గదర్శి రామకోటి రామరాజు**
**- సిద్దిపేట జిల్లా శ్రీరామ భక్త బృందం**





**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా :**గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కి భక్తిరత్న జాతీయ పురస్కారం వచ్చిన శుభ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం నాడు శ్రీరామభక్త బృందం ఆధ్వర్యంలో రామకోటి రామరాజు కి శాలువా కప్పి జ్ఞాపిక అందజేషి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ భక్త బృందం మాట్లాడుతూ శ్రీరామ తారక మంత్రాన్ని గత 25 సంవత్సరాల నుండి నిర్వీరామంగా లక్షల మంది భక్తులచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అమెరికా లాంటి ప్రాంతాలనుండి లిఖింప జేయడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. చదువు రాని సైతం కోటి రామనామాలు లిఖింప జెపించడం రామకోటి రామరాజు కృషి పట్టుదల అమోఘం అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన సాహితి సంస్థ వారు భక్తిరత్న జాతీయ పురస్కారంతో ఘనంగా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. మా యువతకు రామకోటి రామరాజు ఆదర్శం అన్నారు.శ్రీరామ బృందం ప్రతినిధులు: తంగళ్లపల్లి నరేష్, అయిత శ్రీకాంత్, బొల్గం శ్రీనుగౌడ్, జపా మధుసూదన్ రెడ్డి, మామిడాల సురేష్, నాగేందర్, వేణు, చిరంజీవి, అర్చకులు మల్లిపెద్ది నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకీ భారతరత్న ఇవ్వాలని అనేక పోరాటాలు

**- చేసిన సామజిక ఉద్యమకారుడు పిడిశెట్టి రాజుని అభినందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజేయ్ కుమార్**

**తెలంగాణ వీణ, సిద్దిపేట్ జిల్లా:**హుస్నాబాద్ భార్గవాపురం నియోజకవర్గం రేణుకాఎల్లమ్మ దేవాలయం భారత మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు కీ భారతదేశ అత్యున్నత పురస్కరం భారతరత్న ఇవ్వాలని గత పదేళ్లుగా అనేక ఉద్యమాలు చేస్తూ, 2019లో వంగర నుండి ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేసిన కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజుని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు, కరీంనగర్ ఎంపీ బండి సంజెయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా, కేంద్ర మంత్రి గా, ప్రధాన మంత్రిగా ఎన్నో పదవులను అలంకరించి దేశాన్ని అత్యున్నత, అభివృద్ధి దశలో తీసుకెళ్లిన మేధావులు పీవీ అని కేసీఆర్ అన్నారు. 1991లో ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి 1996వరకు ఒక మైనార్టీ ప్రభుత్వాన్ని నడిపిన అపరచాణిఖ్యులు పివి అన్నారు. భూసంస్కరణ చట్టాన్ని తెచ్చి భూమి లేని బడుగు బలహీన వర్గాలకు భూ పంపిణి చేసిన దార్శనీకుడు, దేశంలో విద్యావ్యవస్థలో విప్లవత్మాకమైన మార్పులు తెచ్చి నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేశారని అన్నారు. తన జీవితకాల మంతా ప్రజాశ్రేయస్సుకే అంకితం చేసిన గొప్ప రాజానీతజ్ఞడ న్నారు. తెలంగాణ మేధావుల ఆశయాల సాధన కై నిరంతరం పని చేస్తూన్నా రాజు స్ఫూర్తితో ప్రతిఒక్కరు దేశభక్తి భావాలు అలవర్చు కోవాలన్నారు. మేధావులు శ్రీ పివి నరసింహారావు ఘనతను ప్రపంచ వ్యాప్తంగా చాటేల భారతరత్న అవార్డు ను ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు బండి సంజేయ్ కుమార్ లకు రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆక్రమించిన భూదాన్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**- పట్టా పాస్ బుక్‌ను వెంటనే రద్దు చేయాలి - సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో సిపిఎం బృందం ఫిర్యాదు**



**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా:**సిద్దిపేట చేర్యాలలో కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భూధాన్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని అనుభవిస్తున్నాడని ఈ భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఎం జిల్లా బృందం సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగింది. చేర్యాల రెవెన్యూ శివారు లోగల వెయ్యి1030 సర్వే నంబర్ లో ఏడెకరాల ఒక గుంట భూధాన్ భూమిని రెవిన్యూ, సబ్ రిజిస్ట్రార్ లను లోబర్చుకొని అక్రమంగా పట్టా చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూదాన్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని పేదలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం అక్రమంగా పట్టా చేయించుకున్న భూదాన్ భూమి పట్టాలను వెంటనే రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. బృందంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, కాముని గోపాలస్వామి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సిపిఎం నాయకులు బోయిని మల్లేశం,ఆముదాల రంజిత్ రెడ్డి,కొండం సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వంటి మామిడి సైనిక్ స్కూల్‌పై చర్యలు ఏవి..?

**- పాఠశాల యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు - పిడిఎస్‌యూ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్**



**తెలంగాణ వీణ, సిద్దిపేట్ జిల్లా :**సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి గ్రామం సమీపంలో ఆర్ వి ఏం.హాస్పిటల్ వద్ద ఉన్న వెరిటాస్ సైనిక్ స్కూల్ యాజమాన్యం పూర్తిస్థాయిలో విద్యాశాఖ అనుమతులు లేకుండా యుడైస్ నంబర్ రాకముందే అన్ని రకాల పర్మిషన్లు వచ్చాయని చెబుతూ( సీబీఎస్ఈ ) పరిమిషన్ లేకుండా ఉంది అని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సైనిక్ స్కూల్ పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ మంచి మంచి పాఠశాలల్లో తమ పిల్లల్ని చదువుపించాలి అని ఉద్దేశం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాన్ని అవసరంగా మలుచుకొని లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు ఈ వెరిటాస్ సైనిక్ స్కూల్ వాళ్ళు, సేవా దృక్పథంతో పాఠశాలను ఏర్పాటు చేశామని చెబుతూ హిస్టారీతిగా ఫీజులను వసూలు చేస్తున్నారు, ఇంకా పూర్తిస్థాయిలో పాఠశాల బిల్డింగు మరియు ఆవరణ పూర్తి కాకముందుకే పాఠ్యాంశాలు ప్రారంభించి హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తూ నాణ్యతలేని భోజనాన్ని పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలా హంగులు ఆరు బాటలకే పరిమితమైపోతున్న ఈ సైనిక్ స్కూల్ పాఠశాలలో చదివితే విద్యార్థులు సైనికులు అవడం ఏమో కానీ కచ్చితంగా అనారోగ్యానికి గురవుతారని (పి ( పి డి ఎస్ యూ) గా వాళ్ళు ఆరోపించారు అదేవిధంగా లంచాలకు మంచాలు వేస్తున్న జిల్లా విద్యాశాఖ యాజమాన్యం ఈ స్కూలు పైన వెంటనే చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ దృష్టికి ఈ స్కూల్ పై మరియు విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన దృష్టికి తీసుకెళ్తామని ముందస్తుగా హెచ్చరిస్తున్నాము అని పేర్కొన్నారు..

## వడోదరలో జనసంద్రం.. సొంతగడ్డపై హార్దిక్ పాండ్యాకు ఘన స్వాగతం..



టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన తర్వాత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాకు వడోదరలో ఘనస్వాగతం లభించింది. అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బార్బడోస్‌కు తిరిగి వచ్చిన తర్వాత హార్దిక్ పాండ్యా ఢిల్లీ చేరుకున్నాడు.ఇక్కడ ఆయన ప్రధాని మోడీని కలిశారు. దీని తర్వాత ముంబైలో టీమ్ ఇండియా గ్రాండ్ విక్టరీ పెరేడ్ జరిగింది. ఇందులో.. భారత జట్టు ఛాంపియన్‌ను చూసేందుకు వేలాది మంది ప్రజలు మెరైన్ డ్రైవ్ వీధుల్లో సందడి చేశారు. టీమిండియా బస్సు వాంఖడే స్టేడియంకు చేరుకోవడానికి గంటల తరబడి పట్టింది. విక్టరీ పరేడ్ తర్వాత హార్దిక్ పాండ్యా ముంబైలో ఉన్నాడు. ఈ సమయంలో.. అతను అనంత్ అంబానీ– రాధిక మర్చంట్ వివాహానికి హాజరయ్యాడు. పెళ్లి వేడుకలో హార్దిక్ పాండ్యా చాలా సరదాగా కనిపించాడు.ఈ రోజు పాండ్యా వడోదర చేరుకున్నాడు. హార్దిక్ పాండ్యా వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో వరల్డ్ కప్ తర్వాత మొదటి సారిగా సొంత గడ్డకు చేరుకున్న హార్దిక్ ను చూసేందుకు జనాలు భారీగా తరలి వచ్చారు. వేలాది మంది అభిమానుల సమక్షంలో పాండ్యా బస్సులో నిలబడి ఉన్నాడు. ప్రైడ్ ఆఫ్ వడోదర అని బస్సుపై రాసి ఉంది.భారత జట్టు టీ20 ప్రపంచకప్ గెలవడంలో అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక పాత్ర పోషించాడు. తన బౌలింగ్‌తో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఈ సీజన్ లో150 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన పాండ్యా 144 పరుగులు చేశాడు. 11 వికెట్లు పడగొట్టాడు. 30 ఏళ్ల హార్దిక్ పాండ్యా తన కెరీర్‌లో మొత్తం 11 టెస్టులు, 86 వన్డేలు, 100 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ వరల్డ్ కప్ తన కెరీర్ లో మైలురాయిగా మిగలనుంది.

## ధోనీ జిడ్డు బ్యాటింగ్‌తోనే 2019 ప్రపంచకప్‌లో టీమిండియా ఓడింది: సౌరవ్ గంగూలీ

భారత క్రికెట్‌లో అత్యంతగా బాధపెట్టే సందర్భం ఏదైనా ఉందా? అంటే అది 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమి. న్యూజిలాండ్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో భారత్ 18 పరుగుల తేడాతో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.ఆ టోర్నీ అసాధారణ ప్రదర్శనతో సెమీఫైనల్ చేరిన టీమిండియా.. తప్పక గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది.వర్షం కారణంగా రెండు రోజుల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 239 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్.. మ్యాట్ హెన్రీ ధాటికి 24 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రిషభ్ పంత్, హార్దిక్ పాండ్యా ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. కానీ భారీ షాట్స్ ఆడే క్రమంలో ఇద్దరూ ఔటయ్యారు. దాంతో భారత్ 92 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన టీమిండియా ఓటమి అంచున నిలిచింది.ఈ పరిస్థితుల్లో రవీంద్ర జడేజా, మహేంద్ర సింగ్ ధోనీ అసాధారణ బ్యాటింగ్‌తో టీమిండియా శిబిరంలో ఆశలు రేకెత్తించారు. ఓవైపు జడేజా దూకుడుగా ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. మరోవైపు మహేంద్ర సింగ్ ధోనీ స్లోగా బ్యాటింగ్ చేశాడు. ఓవైపు చేయాల్సిన రన్ రేట్ పెరుగుతున్నా ధోనీ సింగిల్స్‌కే పరిమితమయ్యాడు.



దాంతో ఒత్తిడికి గురైన రవీంద్ర జడేజా భారీ షాట్ ఆడే క్రమంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.12 బంతుల్లో 32 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లోనే ధోనీ సింగిల్స్‌కే పరిమితమవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. 49వ ఓవర్ తొలి బంతిని సిక్సర్‌గా తరలించిన ధోనీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అదే ఓవర్ మూడో బంతికి క్విక్ డబుల్ తీసే క్రమంలో రనౌటయ్యాడు. దాంతో టీమిండియా 221 పరుగులకే కుప్పకూలి టోర్నీ నుంచి నిష్క్రమించింది.ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించిన సౌరవ్ గంగూలీ.. ధోనీ వ్యూహాన్ని తీవ్రంగా తప్పుబట్టాడు. అసలు ధోనీ ఏం చేస్తున్నాడో తనకు అర్థం కావడం లేదన్నాడు. మాటలు రావడం లేదని తన వ్యాఖ్యానంలో చెప్పుకొచ్చాడు. అతని జిడ్డు బ్యాటింగ్ కారణంగానే ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిపాలైందని చెప్పుకొచ్చాడు. ధాటిగా ఆడాల్సిన స్థితిలో సింగిల్స్ తీయడం ఏంటని అసహనం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.ధోనీ రనౌట్ కాకుంటే మ్యాచ్ గెలిపించేవాడని అతని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అప్పటికే భారత్ 10 బంతుల్లో24 పరుగులు చేయాలి. ధోనీ ఔటవ్వకపోయి ఉంటే... ఫలితం భారత్‌కు అనుకూలంగా ఉండేది. చివరి 10 బంతుల్లో మూడు సిక్స్‌లు బాదినా టీమిండియా సునాయసంగా గెలిచేది.



## సాత్విక్–చిరాగ్ జోడీకి ‘లక్కీ’ డ్రా.. క్వార్టర్స్ చేరినట్టే..!

భారత స్టార్ డబుల్స్ జోడీకి ప్యారిస్ ఒలింపిక్స్‌లో లక్కీ డ్రా లభించింది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టీ ద్వయం తేలికైన ప్రత్యర్థుల గ్రూప్‌లో నిలిచింది.దాంతో, ఇండియా జంట మెగా టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరడం ఖాయమై పోయింది. తొలి పోరులో ఇండోనేషియాకు చెందిన ఫజర్ అల్ఫియాన్, ముహమ్మద్ రియాన్ అర్డియంటో జంటతో సాత్విక్ – చిరాగ్ జోడీ తలపడనుంది.ప్యారిస్ ఒలింపిక్స్ పురుషుల డబుల్స్‌లో 17 జోడీలు బరిలోకి దిగుతున్నాయి. దాంతో, ఒక దాంట్లో నాలుగు చొప్పున మూడు గ్రూపులుగా విభజించారు. నాలుగో గ్రూప్‌లో మాత్రం ఐదు జోడీలు ఉన్నాయి. సాత్విక్ – చిరాగ్‌లు గ్రూప్ సిలో ఉండగా.. గ్రూప్ డిలో వరల్డ్ నంబర్ 2 కిమ్ అస్ట్రుప్, అండెర్స్ రసమ్ముస్సెన్ (డెన్మార్క్) ద్వయంతో పాటు ఏడో సీడ్ టకురో హెకి, యుగో కొబయశి (జపాన్)లతో పాటు చైనా, చైనీస్ తైపీ జోడీలు ఉన్నాయి.

### సింధు, ప్రణయ్‌లకు ఈజీనే



ఇప్పటికే మహిళల, పురుషుల సింగిల్స్ డ్రాలను ప్రకటించిన విషయం తెలిసిందే. తెలుగు తేజం పీవీ సింధు , హెచ్‌ఎస్ ప్రణయ్‌లకు గ్రూప్ దశలో తేలికైన ప్రత్యర్థులు ఎదురుకానున్నారు. గ్రూప్ ఎమ్‌లోని క్రిస్టిన్ కుబా (ఈస్టోనియా), పాకిస్థాన్‌కు చెందిన నబాహ్ అబ్దుల్ రజాక్‌లతో సింధు తలపడనుంది. ఇక 16వ రౌండ్‌లో సింధుకు చైనాకు చెందిన హీ బింగ్ జియావోను ఢీకొట్ట నుంది. పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్‌కు సులువైన డ్రా లభించింది. గ్రూప్ కెలోని లీ డుయో ఫాట్ (వియత్నాం), ఫాబియన్ రొత్(జర్మనీ)లతో ప్రణయ్ ఎదురుపడనున్నాడు. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న ఈ యంగ్‌స్టర్ సులువుగా 16వ రౌండ్‌కు చేరే చాన్స్ ఉంది. ఇక మరో భారత షట్లర్ లక్ష్యసేన్‌కు కఠినమైన డ్రా దొరికింది. మూడో సీడ్ జొనాథన్ క్రిస్టీతో అతడికి గట్టి పోటీ ఎదురవ్వనుంది. జూలై 26వ తేదీన ప్యారిస్ వేదికగా ఒలింపిక్స్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి.

## విక్కీ కౌశల్ ‘తౌబా తౌబా’ పాటకు రీల్స్.. చిక్కుల్లో యువరాజ్, హర్భజన్, రైనా



దిల్లీ: ఈ మధ్య నెట్టింట ఎక్కడ చూసినా ‘తౌబా తౌబా’ ట్రెండే. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన ‘బ్యాడ్ న్యూస్’ చిత్రంలోని ఈ పాట హుక్ స్టెప్ వైరల్ అవడంతో నెటిజన్లు తమ తమ స్టైల్స్‌లో దాన్ని రీక్రియేట్ చేస్తున్నారు.తాజాగా ‘వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024’ టైటిల్ నెగ్గిన జోష్‌లో ఉన్న మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్ , సురేశ్ రైనా కూడా ఈ పాటకు రీల్ చేశారు. అందులో వారు నడుము పట్టుకుని, కుంటుకుంటూ నడుస్తూ కన్పించారు.ఈ వీడియోను వీరు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. “15 రోజుల లెజెండ్స్ క్రికెట్ తర్వాత మా శరీరాలు కూడా తౌబా తౌబా అయ్యాయి. శరీరంలో ప్రతి అవయవం నొప్పిగా ఉంది. ఇది మా వెర్షన్ ‘తౌబా తౌబా’ డ్యాన్స్” అంటూ రాసుకొచ్చారు. దీనికి నటులు విక్కీ కౌశల్, కరణ్‌ను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అభిమానులు సానుకూలంగా కామెంట్లు చేయగా.. దివ్యాంగుల హక్కుల కార్యకర్తలు మాత్రం పెదవి విరిచారు. ఇది దివ్యాంగుల మనోభావాలను దెబ్బతీయడమేనని విమర్శించారు.“దేశం మొత్తం హీరోలుగా పరిగణించే వ్యక్తుల నుంచి ఇలాంటి అమర్యాదకర ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనం. ఎంతోమందికి ఆదర్శంగా ఉండాల్సిన వారు దివ్యాంగులను ఎగతాళి చేస్తున్నారు. ఇది చాలా సిగ్గుచేటు. దీనిపై బీసీసీఐ చర్యలు తీసుకోవాలి” నేషనల్ సెంటరన్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిసేబుల్డ్ పీపుల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్మాన్ అలీ డిమాండ్ చేశారు.వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 టోర్నీలో యువరాజ్ సింగ్ నేతృత్వంలోని ఇండియా ఛాంపియన్స్ జట్టు విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో పాకిస్థాన్ ఛాంపియన్స్‌పై మన జట్టు 5 వికెట్ల తేడాతో గెలుపొంది ప్రపంచ టైటిల్ అందుకుంది.

## బీసీసీఐపై పీసీబీ పిల్లిమొగ్గలు



**ఇంటర్నెట్ డెస్క్:** వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ ( 2025)లో టీమ్‌ఇండియా ఆడుతుందా? లేదా అనే దానిపై ఇంకా అనిశ్చితి కొనసాగుతూనే ఉంది.ఒక వేళ భారత్ రాకపోతే అందుకు బీసీసీఐ కారణాలు చెప్పాలని పీసీబీ అర్థరహితమైన డిమాండ్లను చేయడం విచిత్రం. ఎనిమిది దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9వ తేదీ వరకు జరగనుంది. టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీకి అందించింది. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా భారతజట్టును లాహోర్‌లో గడాఫీ స్టేడియంలో ఆడేలా షెడ్యూల్ రూపొందించారు. అయినా, పాకిస్థాన్‌కు వెళ్లేందుకు టీమ్‌ఇండియా సుముఖంగా లేదు. భారత్ ఆడే మ్యాచ్‌లను మాత్రం గతంలో ఆసియాకప్ జరిగినట్లు వేరే దేశంలో నిర్వహించాలని బీసీసీఐ కోరుతున్నట్లు తెలుస్తోంది. టీమ్‌ఇండియా మ్యాచ్‌లను దుబాయ్ లేదా శ్రీలంకలో నిర్వహించాలని ఐసీసీని బీసీసీఐ వర్గాలు అడిగినట్లు సమాచారం. దీనిపై ఐసీసీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. భారత ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తేనే టీమ్‌ఇండియా పాకిస్థాన్‌ను వెళ్లనుంది.“భారత ప్రభుత్వం అనుమతిని నిరాకరిస్తే అది రాతపూర్వకంగా ఉండాలి. ఆ లేఖను బీసీసీఐ.. ఐసీసీకి తప్పనిసరిగా అందించాలి. టోర్నీ ప్రారంభానికి కనీసం 5–6 నెలల ముందు భారత జట్టు పాక్ పర్యటనకు సంబంధించిన వివరాలను బీసీసీఐ రాతపూర్వకంగా ఐసీసీకి తెలియజేయాలి. ఇందు కోసం మేం గట్టిగా పట్టుబడుతాం” అని పీసీబీ వర్గాలు పీటీఐతో పేర్కొన్నాయి.

## వార్నర్‌కు బిగ్ షాక్.. ఆ జెర్సీ శాశ్వతంగా దూరమైనట్టేనా..!

అంతర్జాతీయ క్రికెట్‌లో పునరామనంపై ఆశలు పెట్టుకున్న ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు పెద్ద షాక్. వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ ఆడాలనుకున్న అతడి కల ఫలించేలా లేదు.అవును.. చాంపియన్స్ ట్రోఫీ కోసం వార్నర్‌ను పరిగణనలోకి తీసుకోవట్లేదని ఆసీస్ జాతీయ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపాడు. దాంతో, డేవిడ్ భాయ్ మళ్లీ పసుపు జెర్సీ వేసుకోవడం ఇక అసాధ్యమే అని ఫ్యాన్స్ అనుకుంటున్నారు.

‘వార్నర్ రిటైర్ అయ్యాడని మాకు తెలుసు. అయితే.. సుదీర్ఘ కెరీర్‌లో మూడు ఫార్మట్లలో ఎన్నో ఘనతలు సాధించిన అతడిని మేము అభినందిస్తున్నాం. ఆస్ట్రేలియా క్రికెట్‌కు వార్నర్ చేసిన సేవను కొనియాడుతున్నాం. కానీ, పాకిస్థాన్‌లో జరుగబోయే చాంపియన్స్ ట్రోఫీలో వార్నర్ ఉండడు. ఎందుకంటే.. జట్టులోకి కొత్త ఆటగాళ్లు వస్తున్నారు. ఇక గ్లెన్ మ్యాక్స్‌వెల్, మిచెల్ మార్ష్‌లు ఈ మెగా టోర్నీ ఎంతో కీలకం’ అని బెయిలీ



వెల్లడించాడు. **రిటైర్మెంట్ యూటర్న్..**ఈమధ్యే వార్నర్ ఇన్‌స్టాగ్రామ్‌లో రిటైర్మెంట్ యూటర్న్ గురించి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. అందులో తన పునరాగమనం గురించిన ఆలోచనలు అతడు పంచుకున్నాడు. ‘అధ్యాయం ముగిసింది. సుదీర్ఘ సమయం ఓపెనర్‌గా ఆడడం నిజంగా గొప్ప ఫీలింగ్. ఆస్ట్రేలియా నా జట్టు. నా కెరీర్ ఎక్కువగా అంతర్జాతీయ మ్యాచ్‌లకే సరిపోయింది.అన్ని ఫార్మాట్లలో 100కు పైగా మ్యాచ్‌లు ఆడాను. నా జర్నీలో సహక రించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఇక కొన్నాళ్లు ఫ్రాంచైజ్ క్రికెట్ ఆడుతా . ఒకవేళ సెలెక్టర్లు అవకాశమిస్తే వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ కోసం యూటర్న్ తీసుకుంటా అని వార్నర్ రాసుకొచ్చాడు.**వరల్డ్ కప్ విజేతగా వీడ్కోలు...** సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరిగిన సిడ్నీ టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌కు.. వరల్డ్ కప్ ట్రోఫీతో వన్డేలకు వీడ్కోలు పలికేసిన డేవిడ్ భాయ్.. టీ20 వరల్డ్ కప్‌తో అన్ని ఫార్మట్ల నుంచి వైదొలిగాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో వార్నర్ పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన తొలి ఓపెనర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ చరిత్ర సృష్టించాడు.






## సెకండ్ ఇన్నింగ్ మొదలుపెట్టిన శ్రీలీల.. చీరకట్టు అందాలతో వయ్యారాలు.!

అది అదే.. ఇది ఇదే అంటూ తెలుగులో ఓ మంచి పాట ఉంది కదా..! ఇప్పుడది చేసి చూపిస్తున్నారు శ్రీలీల. ఓ వైపు లు చేస్తూనే.. మరోవైపు ఫోటోషూట్స్ కూడా చేసుకుంటూ మళ్లీ బిజీ అవ్వాలని చూస్తున్నారు ఈ బ్యూటీ.దశ తిరిగేవరకు.. ఫోటోషూట్స్‌తో కాలం గడిపేయాలని ఫిక్సయ్యారు శ్రీలీల. తాజాగా శారీ ఫోటోషూట్‌తో పిచ్చెక్కించారు ఈ భామ. టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా.. అందుకే గతేడాది వరకు ఖాళీ లేకుండా ఉన్న శ్రీలీల.. ఇప్పుడు బాగా ఖాళీ అయిపోయారు.ప్రస్తుతానికి ఈమె చేతిలో రెండు లున్నాయి. నితిన్ రాబిన్ హుడ్‌తో పాటు రవితేజ 75వ లో నటిస్తున్నారు శ్రీలీల. ఈ ఇద్దరితోనూ రెండోసారి జోడీ కడుతున్నారు ఈ భామ.ఖాళీ టైమ్‌ను లతో పాటు ఫోటోషూట్స్‌కు యూజ్ చేసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మొదలవ్వడానికి ఇంకా టైమ్ ఉంది.విజయ్ దేవరకొండ నుంచి తప్పుకున్నారు ఈ బ్యూటీ. అందుకే నితిన్, రవితేజ లపైనే శ్రీలీల కెరీర్ ఆధారపడి ఉందిప్పుడు. ఈ గ్యాప్‌లో కోలీవుడ్‌పై కూడా కన్నేస్తున్నారు శ్రీలీల.అజిత్ లో ఈమె పేరు పరిశీలిస్తున్నారు. మరోవైపు విజయ్‌తో కూడా శ్రీలీల నటించబోతున్నారని తెలుస్తుంది. రెండేళ్లుగా బ్రేక్ లేకుండా పని చేస్తున్న శ్రీలీల.. ఇప్పుడు దొరికిన కాస్త ఖాళీ టైమ్ ఎంజాయ్ చేస్తున్నారు.తాజాగా ఈమె శారీ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. చీరకట్టులో అమ్మడు మతులు చెడగొడుతున్నారు. మరోవైపు హిందీలోనూ శ్రీలీలకు ఆఫర్స్ వస్తున్నాయి. అక్కడ రెండు లు సైన్ చేసారు ఈ బ్యూటీ. మొత్తానికి అన్ని ఇండస్ట్రీలు కవర్ చేస్తున్నారు ఈ ముద్దుగుమ్మ.

## బాబోయ్.. సినిమాల్లో నటించకపోయిన భారీగా సంపాదిస్తున్న కత్రినా..

బాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్లలో కత్రినా కైఫ్ ఒకరు. హిందీలో నమస్తే లండన్, వెల్ కమ్, పార్ట్ నర్, రేస్, సింగ్ ఈజ్ కింగ్, ఏక్ థా టైగర్ వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది.అలాగే మల్లీశ్వరి తో తెలుగు తెరకు పరిచయమైంది. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ లతో అలరించిన కత్రినా, బీటౌన్ హీరో విక్కీ కౌశల్?ను పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే.బాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్లలో కత్రినా కైఫ్ ఒకరు. హిందీలో నమస్తే లండన్, వెల్ కమ్, పార్ట్ నర్, రేస్, సింగ్ ఈజ్ కింగ్, ఏక్ థా టైగర్ వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. అలాగే మల్లీశ్వరి తో తెలుగు తెరకు పరిచయమైంది. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ లతో అలరించిన కత్రినా, బీటౌన్ హీరో విక్కీ కౌశల్?ను పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు లకు దూరంగా ఉన్న కత్రినా.. ఇటీవలే మెర్రీ క్రిస్మస్ లో నటించింది. ప్రస్తుతం కత్రినా ఒక్కో కు రూ.15 నుంచి రూ.20 కోట్లు తీసుకుంటుంది.అలాగే ప్రస్తుతం కత్రినా కైఫ్‌కి



సోషల్ మీడియాలో చాలా బలమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 78.2 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. సోషల్ మీడియాలో బ్రాండ్స్, కంపెనీస్ గురించి పోస్ట్ చేయడానికి లక్షల్లో తీసుకుంటున్నట్లు సమాచారం.అలాగే ఒక్క ప్రకటనకు రూ.6 కోట్ల వరకు తీసుకుంటుందట. ఇక ఈవెంట్స్‌లో పెర్ఫార్మెన్స్ చేయడానికి కత్రినా రూ.3.5 కోట్లు తీసుకుంటుంది. కత్రినా కైఫ్‌కు కాస్మెటిక్ బ్రాండ్ కూడా ఉంది. 2019 సంవత్సరంలో ప్రారంభించింది. దాని పేరు 'కె బ్యూటీ'.ప్రస్తుతం కత్రినా కైఫ్ ఆస్తుల విలువ రూ.224 కోట్లు ఉన్నట్లు సమాచారం. కొన్నాళ్లుగా మీడియాకు దూరంగా ఉంటున్న కత్రీనా.. ఇటీవల జరిగిన అంబానీ పెళ్లి వేడుకలలో భర్త విక్కీ కౌశల్ తో కలిసి సందడి చేసింది.

## రిలీజుకు రెడీ అవుతున్న రజనీకాంత్ వేట్టయన్..



జైలర్ సక్సెస్‌తో బౌన్స్ బ్యాక్ అయిన , అప్ కమింగ్ ల విషయంలో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. మేకింగ్ నుంచి రిలీజ్ వరకు ప్రతీ విషయంలోనూ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారు.ప్రస్తుతం సెట్స్ మీద ఉన్న వేట్టయన్ రిలీజ్‌ను పర్ఫెక్ట్‌గా ప్లాన్ చేస్తున్నారు సూపర్ స్టార్.73 ఏళ్ల వయసులోనూ సూపర్ స్టార్ ఇమేజ్‌ను చెక్కు చెదరకుండా మెయిన్‌టైన్ చేస్తున్నారు రజనీకాంత్. రీసెంట్‌గా జైలర్ తో ఇండస్ట్రీ రికార్డ్‌లను తిరగరాసిన తలైవా, త్వరలో వేట్టయన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారుఈ లో మరోసారి పవర్‌ఫుల్ యాక్షన్ రోల్ కనిపించబోతున్నారు రజనీకాంత్. అంతేకాదు కల్కిలో అశ్వథ్థామగా అదరగొట్టిన అమితాబ్ బచ్చన్, రజనీ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు.బిగ్‌బీతో పాటు మలయాళ స్టార్ ఫాహద్ ఫాజిల్, టాలీవుడ్ హంక్ రానా కూడా రజనీ లో గెస్ట్ రోల్స్ చేస్తున్నారు. జై భీమ్‌తో బ్లాక్ బస్టర్ ఇచ్చిన టీజే జ్ఞానవేల్ ఈ కు దర్శకుడు. తాజాగా వేట్టయన్ రిలీజ్ విషయంలో ఓ నిర్ణయం తీసుకుంది చిత్రయూనిట్.ఈ ను దీపావళి కానుకగా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటి వరకు దీపావళి సీజన్‌లో ఒక్క కూడా రిలీజ్‌కు డేట్ లాక్ చేయలేదు. ఇప్పుడు రజనీ ఆ డేట్ మీద కర్చీఫ్ వేసేయడంతో మరో స్టార్ ఆ డేట్‌ను టచ్ చేసే ఛాన్స్ లేదంటున్నారు కోలీవుడ్ జనాలు.



## అల్లీ అవుట్.. కల్కి లాంటి ప్రాజెక్ట్ సెట్ చేసిన బన్నీ

అల్లు అర్జున్ సినిమాల లైనప్‌లో భారీ మార్పులు చేర్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.వాస్తవానికి అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప 2 సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నాడు. పుష్ప రెండో భాగాన్ని ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాల్సి ఉంది. కానీ షూటింగ్ లేట్ కావడంతో డిసెంబర్ నెలలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా పూర్తి అయిన వెంటనే ఆయన అట్లీ దర్శకత్వంలో ఒక సినిమా చేయాల్సి ఉంది. కానీ ఆ సినిమా ఆటకెక్కింది ప్రస్తుతానికి ఆ సినిమా చేయకూడదు అనే నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ సినిమా తర్వాత జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ తో ఒక సినిమా చేయడానికి అంగీకారం కుదిరింది.త్రివిక్రమ్ సబ్జెక్ట్ చాలా భారీగా కల్కి మోడల్లో ఉండే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో 2027 జనవరి రిలీజ్ చేసే యోచనలో కూడా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు త్రివిక్రమ్ చాలా వరకు సాంఘిక సినిమాల చేస్తూ వచ్చాడు కానీ బన్నీతో మొట్ట మొదటి సారిగా మైథలాజికల్ టచ్ ఉన్న సినిమా చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు అలాంటి సినిమాలకి డిమాండ్ కూడా ఉన్న నేపథ్యంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రిప్ట్ పూర్తి చేసుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written